విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 02 అక్టోబర్ 2024 8 పేజీలు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వద్దు

- మహంకాళి సుబ్బారావు డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట విద్యార్థి, యువజన సంఘాల నిరసన దీక్ష

విశాలాంధ్ర – ఒంగోలు : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయొద్దని ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహంకాళి సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ అధ్యక్షతన జరిగిన ఈ దీక్ష, నిరసన కార్యక్రమాల్లో సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కేంద్రం పట్టించుకోవడం లేదు. ఈ ప్రయత్నాన్ని విరమించుకోవాలని 'సెయిల్'లో విశాఖ ఉక్కు కంపెనీని విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే చదువుకున్న విద్యార్థి యువకులకు ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని సూచించారు. ఇటువంటి సంస్థలను కూడా ప్రైవేటుపరం చేస్తే ఈ సమస్య ఇంకా పెరిగే అవకాశం ఉందని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడం కోసం విద్యార్థులు,యువకులు పోరాటం చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం విద్యార్థులు ప్రాణ త్యాగం చేశారు. ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఆంధ్రులు పోరాటం చేస్తుంటే వారి మనోభావాలను పట్టించుకోకుండా ప్రైవేటీకరణ చేస్తామని కేంద్రం పట్టు పట్టడం సరైనది కాదన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పిచ్చయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరుణానిధి రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి లడ్డూను రాజకీయం చేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ మూడు రోజులపాటు కలెక్టరేట్ వద్ద ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయన్నారు. మొదటి రోజుగా విద్యార్థి యువజన సంఘాలు నిర్వహించాయి.

రెండవ రోజు కార్మిక సంఘాలు మూడవరోజు వ్యవసాయ రైతు సంఘాలు నిర్వహిస్తాయన్నారు. ఈ దీక్షల్లో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరస్వామి, నాయకులు విజయ్, కార్తీక్, అశోక్, యశ్వంత్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్యాము, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు పి.ప్రభాకర్, జిల్లా నాయకులు స్టాలిన్, సురేష్, రాము, అనిల్ విద్యార్థి యువజనులు పాల్గొన్నారు.

సమాజంలో గౌరవం..అందరి హక్కు

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర – టంగుటూరు : సమాజంలో గౌరవంగా జీవించటం అందరి హక్కు అని రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం ఉదయం టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం వల్లూరు పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు మంత్రి పింఛన్ నగదును పంపిణీ చేశారు. ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు రూ.3వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4వేలు చేసిందన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఒకటవ తేదీ ప్రభుత్వ సెలవు వస్తే ముందు రోజునే పెన్షన్లు పంపిణీ జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిక మొత్తంలో సామాజిక పెన్షన్ మొత్తాన్ని ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడేలా రాష్ట్ర వ్యాప్తంగా ఐదువేల మందికి వసతి భవనాల్లో వసతి కల్పించి ఉచిత శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మానాయక్, ఎంపీడీవో రత్నజ్యోతి, సూరారెడ్డిపాలెం సర్పంచ్ నర్ర శైలు షా, టంగుటూరు మండల కన్వీనర్ కామని విజయ్ కుమార్, సూరారెడ్డిపాలెం నాయకులు మొలకలపల్లి కోటేశ్వరరావు, రామా గోపి సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

'లోకేష్'ను కలిసిన 'మాగుంట'

2లో

'ఉచిత ఇసుక' అమలు చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నాగాంజనేయులు
- భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో నిరసనలు

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పి.నాగాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం రేపల్లె బస్టాండ్ సెంటర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయం నుంచి నెహ్రూ బొమ్మ వైపుగా రింగ్ రోడ్డు సెంటర్ నుంచి ఆర్డీఓ కార్యాలయానికి కార్మికులు ఎర్రజెండాలు చేతబూని నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు.

– విశాలాంధ్ర, రేపల్లె

2లో

డబ్బులు ఊరికే రావు..మోసపోవద్దు

- అపరిచిత వెబ్‌సైట్స్, ఏపీకే ఫైల్స్ క్లిక్ చెయ్యవద్దు
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి సూచన

విశాలాంధ్ర – బాపట్ల : డబ్బులు ఎవ్వరికీ ఊరికేరావని మీ కష్టార్జితం సైబర్ నేరస్థుల పాలు చేయవద్దని అపరిచిత వెబ్‌సైట్స్, ఎ.పి.కె ఫైల్స్ క్లిక్ చేసి మోసపోవద్దని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాల గురించి ఎస్పీ మంగళవారం ప్రజలకు వివరించారు. జిల్లా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు గురించి అవగాహన కలిగి ఉంటే చాలా వరకు నేరాలను తగ్గించవచ్చునన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయడం ద్వారా (లేదా) https://cybercrime.gov.in అను వెబ్ సైట్స్ ద్వారా ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న సొమ్ము చాలా వరకు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. కొత్త వ్యకులు, నంబర్ల నుండి వచ్చే వెబ్ సైట్స్ లింకులు, ఏపీకే ఫైల్స్ తెరవవద్దన్నారు. వేలల్లో పెట్టుబడులు, లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మవద్దని సూచించారు.ఇటీవల www.iasindia88.com వంటి అనేక iasindia అను వెబ్ సైట్స్‌లో చాలా మంది డబ్బులు పెట్టి మోసపోయినట్లు సైబర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు వచ్చాయన్నారు.వీరు మొదట ఉచితంగా చిన్న చిన్న టాస్క్‌లు నిర్వహించి గెలిచిన సొమ్ము ఖాతాలలో జమ చేస్తారని,ఆ తరువాత తక్కువ మొత్తంలో డబ్బులు పెట్టుబడి పెట్టించి రెండింతలు,మూడింతలు అధిక ఆదాయం ఇచ్చి ఆశచూపుతారన్నారు. సైబర్ నేరగాళ్ల మాయలో పడి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినపుడు వాటిని ఇవ్వకుండా మోసం చేస్తారని పేర్కొన్నారు.ప్రతి వారంలో ఒకరోజు (లేదా) గురువారం మాత్రమే అకౌంట్‌లోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకోవాలని నిబంధన విధిస్తారన్నారు. అప్పటి వరకు వివిధ కారణాలు చెబుతు అధిక మొత్తంలో డబ్బులు పెట్టుబడిగా పెట్టించి సైబర్ నేరగాళ్ల వెబ్సైట్‌లో ఉన్న అకౌంట్‌లో ఆ డబ్బులు అధికం అవుతున్నట్లు చూపుతారాన్నారు.

తీరా డబ్బులు ట్రాన్స్ఫర్ చేసుకొనే రోజు వచ్చేసరికి మీ బ్యాంకు అకౌంట్ కు ట్రాన్స్ఫర్ అవ్వవని, అవి కేవలం వారి సైట్‌లో కనిపించే డబ్బులు మాత్రమేనని తెలిపారు. మోసపోయామని గ్రహించే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుందన్నారు. ఎదుటి వారి అమాయకత్వాన్ని, అత్యాసని సైబర్ నేరగాళ్ల ఆయుధంగా మారుతుందన్నారు.

అత్యాశకు పోయి సైబర్ కేటుగాళ్ల వలలో పడవద్దని తెలిపారు.డబ్బులు ఎవ్వరికీ ఊరికేరావని, మీ కష్టార్జితం సైబర్ నేరస్థుల పాలు చేయవద్దని సూచించారు.ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకొని,సైబర్ కేటుగాళ్లతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.

'లోకేష్'ను కలిసిన 'మాగుంట'

విశాలాంధ్ర- ఒంగోలు : ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ని మర్యాద పూర్వకంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి కలిసి గృహ మరియు పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా నియమించిన సందర్భంగా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యలు మరియు పలు అభివృద్ధి పనుల గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్ళినారు.

ఇంటింట ఓటర్ల సర్వే పూర్తి

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ బాపట్ల జిల్లాలో 99.09శాతం పూర్తయిందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఏపీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సీఈఓ వివేక్ యాదవ్‌కు తెలిపారు. రాష్ట్ర రాజధాని నుంచి మంగళవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీకి అభ్యంతరాల స్వీకరణ,పరిశీలన పక్కాగా ఉండాలని సీఈవో తెలిపారు. కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి నిర్దేశించిన గడువులోగా కార్యక్రమాలన్నిటిని పూర్తి చేయాలని వివరించారు.జాబితాలో సవరణల కొరకు 12,526 దరఖాస్తులు ఇప్పటివరకు అందినట్లు కలెక్టర్ వివరించారు.6,327 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వారంలాగా పరిష్కరిస్తామని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. అభ్యంతరాలపై 6,439 దరఖాస్తులు రాగా, 5,820 పరిష్కరించామని, మిగిలినవి రెండు రోజుల్లో విచారిస్తామన్నారు. 6,408 మంది బాపట్ల జిల్లాలో మృతి చెందినట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం 5,441 మంది మృతుల వివరాలను పూర్తి స్థాయిలో విచారించామన్నారు. మిగిలినవి త్వరలో పరిశీలిస్తామన్నారు. పర్చూరు ఎలక్టోరల్ అధికారిగా చంద్రశేఖర్ నియమితులైనందున దరఖాస్తుల విచారణకు లాగిన్ అనుమతులు ఇవ్వాలని కోరారు. వీక్షణ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్రిబాబు, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, ఏఈఆర్ ఓలు తదితరులు ఉన్నారు.

ఎన్టీఆర్ భరోసా పేదలకు వరం

విశాలాంధ్ర-కొండపి : ఎన్టీఆర్ భరోసా పేదలకు వరం అని జిల్లా హౌసింగ్ అధికారి మండల ప్రత్యేక అధికారి పి శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పిడి శ్రీనివాస ప్రసాద్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మండలంలో వయోవృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. హౌసింగ్ కార్యక్రమల పై మండల స్థాయి అధికారులతో రివ్యూ నిర్వహించి సిబ్బంది కి హౌసింగ్ కార్యక్రమలను పురోగతి పెంపు చేయటకు తగు సూచనలు ఇవ్వడం జరిగినట్లు పీడీ తెలిపారు. పిడి శ్రీనివాస ప్రసాద్ తో పాటు ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈఈ ఎంపీడీఓ మరియు హౌసింగ్ ఏఈ భూపతి పాల్గొన్నారు.

వృద్ధులు మనకు భారం కాదు

మంత్రి డోలా బాల వీరాంజనేయులు

విశాలాంధ్ర- ఒంగోలు టౌన్ : వృద్ధులు మనకు భారం కాదని, వారు అనుభవాల గనులు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటరీల శాఖ మాత్యులు డోలా బాల వీరాంజనేయులు అన్నారు. సమాజ అభివృద్ధిలో వారి అనుభవాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటుందని చెప్పారు. 34వ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్, ఏ.ఎస్.పి. కె. నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. మంత్రి డోలా బాల వీరాంజనేయులు మాట్లాడుతూ వృద్ధులకు సంక్షేమంతో పాటు సమాజాభివృద్ధిలో వారి సూచనలు తీసుకోవడానికి గ్రామస్థాయిలో సీనియర్ సిటిజన్స్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే వృద్ధులకు ప్రతినెలా 4 వేల రూపాయల సామాజిక పెన్షన్ ఇస్తున్నామన్నారు. 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆరోగ్య భద్రత కల్పించేలా ప్రధానమంత్రి వయో వందనం పథకాన్ని ఎన్డీఏ ప్రభుత్వం తెచ్చిందన్నారు. వృద్ధులకు అవసరమైన వినికిడి పరికరాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, కళ్లద్దాలను ప్రభుత్వం తరపున అందిస్తామన్నారు. వృద్ధులను తమ ప్రభుత్వం గౌరవిస్తుందని, వారి హక్కులను కాపాడుతుందని, సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ వృద్ధుల అనుభవాన్ని, వారి ఆలోచన పరిపక్వతను తగిన రీతిలో యువతలోని శక్తి, ఉత్సాహంతో మిళితం చేయడం ద్వారా సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందేలా చూస్తామని చెప్పారు. స్వర్ణాంధ్ర - 2047 దార్శనిక పత్రం రూపకల్పనకు చేస్తున్న సర్వేలో వృద్ధులు కూడా పాల్గొని తమ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్ల హక్కులకు భంగం కలగకుండా చూస్తామని ఆమె స్పష్టం చేశారు. ' బంగారు బాల్యం' తరహాలోనే వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులకు అవసరమైన ఆర్థిక సుస్థిరత, ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జీవన ప్రమాణాలకు అనుగుణంగా ఆయుష్కాలం కూడా పెరుగుతున్నందున ప్రభుత్వ విధానాల రూపకల్పనలో సీనియర్ సిటిజనులకు కూడా సముచిత ప్రాధాన్యాన్ని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఏ.ఎస్.పి మాట్లాడుతూ మన అభివృద్ధికి పునాదులు మన పెద్దలేనని, వారిని గౌరవించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.రవి ప్రకాష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.ఏ.కుమార్ రాజా, ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంసరాల నారాయణమూర్తి, ఎల్డర్స్ క్లబ్ అధ్యక్షులు మాగులూరి నాగేశ్వరరావు, డాక్టర్ సి.హెచ్. చలమయ్య, సీనియర్ సిటిజన్స్ నేపల్లి నాగేశ్వరరావు, జె.వెంకటేశ్వర్లు, పరమేశ్వర్ రెడ్డి, దామచర్ల సక్కుబాయి డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్ యామిని, తదితరులు వృద్ధుల సంరక్షణ ఆవశ్యకత, వారి సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై మాట్లాడారు. జిల్లా కేంద్రాలలో ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్మించాలని, జిల్లా స్థాయిలో కన్సల్టేటివ్ కమిటీలను పునరుద్ధరించాలని వృద్ధులు కోరారు. వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన సీనియర్ సిటిజన్స్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. పెన్షన్లు పొందుతున్న వృద్ధులకు ఈ కార్యక్రమంలో వాటిని మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. అర్హులైన వృద్ధులకు వినికిడి పరికరాలను కూడా పంపిణీ చేశారు. సమాజాభివృద్ధిలో వృద్ధుల పాత్ర, వయోవృద్ధులు-యువత మధ్య బంధం అనే అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలను ప్రదానం చేశారు. వృద్ధుల పట్ల ప్రేమ చూపుతూ వారి సంరక్షణకు బాధ్యత వహిస్తామంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. దివ్యాంగులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ జిల్లా సహాయ సంచాలకులు జి. అర్చన, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి లక్ష్మా నాయక్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

చెకుముకి మండల స్థాయి పోటీ పరీక్ష విజయవంతం

విశాలాంధ్ర-కొండపి : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సైన్స్ సంబరాలు-2024 లో భాగంగా మంగళవారం కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీ పరిక్ష విజయవంతంగా నిర్వహించామని ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. సుబ్బారావు తెలియజేశారు. ఈ పరిక్షలో నాలుగు ప్రభుత్వ మరియు నాలుగు ప్రైవేట్ ఉన్నత పాఠశాలల నుంచి 8,9,10వ తరగతి విద్యార్థులు 23 మంది పాల్గొన్నారని వారిలో మండల ప్రథములుగ ఒక ప్రభుత్వ పాఠశాలను, ఒక ప్రైవేట్ పాఠశాలను ఎంపిక చేసి జిల్లా పోటీలకు పంపడం జరుగుతుందిని తెలిపారు. జె.వి.వి జిల్లా నాయకులు జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాల నుండి జె.వి.వి ప్రజల్లో, యువతలో ముఖ్యంగా విద్యార్థుల్లో సైన్సు భావజాలాన్ని, శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించుటకు విశేషమైన కృషి చేస్తుందని తెలియజేశారు.దైవభక్తి, మత నమ్మకాలు వ్యక్తిగతంగా ఉన్నంత కాలం ప్రమాదం లేదని, మతం రాజకీయం అయితే దేశ సమగ్రతకు ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు.

ఘనంగా వయోవృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయి రెడ్డి గారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఓబిలిబోయిన వెంకటయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు అడపాల నాగమణి, జిల్లా మాజీ సైనికుల విభాగం అధ్యక్షులు బట్టబోతుల ఓబులేసు అధ్యక్షతన గిద్దలూరు ప్రజా సంకల్ప వేదిక కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. సమాజ శ్రేయస్సు కొరకు కృషి చేస్తున్న వృద్ధులకు ఆత్మీయ సన్మానం చేసి, సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్న వృద్ధుల పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలని, వారి అనుభవ పూర్వకమైన సలహాలు భావి తరాల వారికి ఎంతో అమూల్యమైనవని పలువురు వక్తలు తెలిపారు.

'ఉచిత ఇసుక' అమలు చేయాలి

- **ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నాగాంజనేయులు**
- **భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో నిరసనలు**

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పి.నాగాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మంగళవారం రేపల్లె బస్టాండ్ సెంటర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయం నుంచి నెహ్రూ బొమ్మ వైపుగా రింగ్ రోడ్డు సెంటర్ నుంచి ఆర్డీఓ కార్యాలయానికి కార్మికులు ఎర్రజెండాలు చేతబూని నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు. ఉచిత ఇసుక హామీ అమలు జరగకపోవటం వలన రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు లక్షలాది మంది ఉపాధి కోల్పోయారన్నారు. తక్షణం ఉచిత ఇసుక పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఆర్డీవో కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ నాగయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంటులో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి,కార్మికులకు రక్షణ స్కీములను చట్టబద్రత కల్పించారన్నారు. అయితే గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న స్కీములన్నీ ఆపివేయటం జరిగిందన్నారు.ఈ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా భవన నిర్మాణ కార్మికుల స్కీములన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. డెత్, యాక్సిడెంట్, కానుపు, పెళ్లి స్కీము, మొదలగు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న స్కీంలన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక ఆన్లైన్ సిస్టంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, ఇసుకకి బదులుగా మట్టి వస్తుందని, భవన యజమానులు ఆందోళనలకు గురవుతున్నారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మిక సంఘ ఏరియా అధ్యక్షులు జి.శ్రీమన్నారాయణ, దాసరి శ్రీనివాసరావు, బాబు నాంచారయ్య, కాళిదాసు, తోట పూర్ణచంద్రరావు, మేఘ దాసు కోటేశ్వరరావు, మధు, భవన నిర్మాణ మేస్త్రులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించాలి

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించి తగు సూచనలు ఆదేశాలు జారిచేశారు. భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా అర్జీల రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ... జిల్లాలో జరుగుచున్న భూముల ఫ్రీ హోల్డింగ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కలెక్టర్ ఫ్రీ హోల్డింగ్ కు సంబంధించి జిల్లాలోని పరిస్థితిని పురోగతిని వివరించారు. పరిశీలన కోసం మండలాల వారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి పుష్పలత, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులుగా ఆకుపాటి వెంకటేష్ ఎన్నిక

విశాలాంధ్ర-పామూరు : అందరిలాగే ప్రజాస్వామ్యంలో ప్రజలచేత ఎన్నిక కాబడిన ఎంపీటీసీలను ప్రజా ప్రతినిధులుగా గుర్తించాలని ప్రకాశంజిల్లా ఎంపిటిసిల చైతన్య సదస్సులో పలువురు ఎంపిటిసిలు ప్రభుత్వాన్ని మొర పెట్టుకున్నారు. సోమవారం ఒంగోలు లోని మల్లయ్యలింగం భవన్ లో నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జి. వీర భద్రా చారి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ ల హక్కులు,భాధ్యతలు,విధులు,నిధులు అధికారాల కై ఎంపిటిసిలు అందరూ సంఘటితమై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలన్నారు. ఎంపీటీసీ లుగా నెగ్గి మూడేళ్లైనా గ్రామాల్లో ఒక్క ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టకపోవడం దురదృష్ట కరమన్నారు. రానున్న రెండేళ్లలో నైనా ఎంపిటిసి లుగా ప్రాధాన్యత పొందేందుకు సంఘటితంగా ప్రభుత్వం తో హక్కుల కోసం పోరాడాలని వీర భద్రా చారి పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా పామూరు ఎంపీటీసీ (రెండవ ప్రాదేశికం) డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శిగా కొత్తపట్నం ఎంపీటీసీ ఆర్.వెంకటరావులు ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ నాపై విశ్వాసంతో ఇచ్చిన బాధ్యతను ఎంపీటీసీల ప్రయోజనాలు కాపాడతానని అన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతీ పరిధి లోని శివరాజనగర్ నకు చెందిన పులి వెంకటరెడ్డి అనే రైతు గతంలో అప్పుల బాధతో చనిపోగా 7 లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వం తరుపున దర్శి నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేతుల మీదుగా పులి వెంకట్ రెడ్డి భార్య పులి సుబ్బరత్నమ్మ మరియు వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ మాది రైతు పక్షపాతి ప్రభుత్వం రైతులను ఆదుకుంటాం అన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా దగా చేసింది సాగుకు పై కనీస శ్రద్ధ చూపలేదు నీటి విడుదలలో నిర్లక్ష్యం వహించారు. ఎరువులు పురుగు మందులు విత్తనాలు సకాలంలో అందించలేదు. ముఖ్యంగా ధాన్యం రైతు భరోసా కేంద్రాల ద్వారా వైసిపి పార్టీ నాయకులు కొందరు కొనుగోలు చేసి సరైన ధర ఇవ్వకుండా దగా చేశారు. ప్రభుత్వం కూడా రైతులకు ధాన్యం నిధులు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన నెలరోజులకే రైతులకు బకాయి పడ్డ ధాన్యం నిధులను విడుదల చేసి రైతు ప్రభుత్వంగా నిరూపించారు. ప్రస్తుతం సాగుపై దృష్టి సారించారు. పొలం పోదాం పంటలను

కాపాడదాం అనే కార్యక్రమంలో ద్వారా ప్రజాప్రతినిధులను అధికారులను పొలాలకు పంపించి సకాలంలో విత్తనాలు పురుగుమందులు ఎరువులు సరఫరా అయ్యేందుకు చర్యలు చేపట్టారు. ఆ శాఖ మాత్యులుగా అనుభవజ్ఞులైన సీనియర్ నాయకులు అచ్చం నాయుడు అప్పగించి రైతులకు మేలు చేసే అనేక కార్యక్రమాలను తిరిగి చేపడుతున్నారు. ఆర్థిక సంక్షోభంలో సైతం రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వెనకడుగు లేదని మన ఈ పులి వెంకట్ రెడ్డి అనే రైతు అప్పుల బాధతో చనిపోతే వెంటనే మనము నిధులను విడుదల చేయించి ఈ రైతు కుటుంబాన్ని ఆదుకున్నాము. ఇలా రాష్ట్రవ్యాప్తంగా రైతు పక్షపాతి ప్రభు త్వంగా మన ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి బాలాజీ నాయక్, ఏఓ బాలకృష్ణ నాయక్, ఆర్.బి.కె విలేజ్ అసిస్టెంట్ అనూష నగర పంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, కౌన్సిల్లర్లు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహనతో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : సైన్స్‌పై అవగాహన పెంచి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం పెంపొందించుటానికి జనవిజ్ఞాన వేదిక ఎంతో కృషి చేస్తుందని తూర్పుగంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి అన్నారు. స్థానిక పాఠశాలలో మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకు ముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు, నాలుగు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు చెందిన విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. అందులో ప్రభుత్వ పాఠశాలలో లక్కవరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. శిరీష, షేక్ నాయబ్ రసూల్, బి.శివ క్రిష్ణ బృందం ప్రథమ స్థానం సాధించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో గీతాంజలి హైస్కూల్ చెందిన బృందం కండే మధు శివ ప్రసాద్, తూము ఇందిరా, షేక్ అబ్దుల్ రహమాన్ లు ప్రథమ స్థానంలో నిలచారు. విజేతలైన ఈ రెండు బృందాల సభ్యులు 27న జిల్లా స్థాయిలో జరుగు చెకుముకి టాలెంట్ టెస్టో పాల్గొంటారని జెవివి కన్వీనర్ ఆర్ నాగ సురేష్ తెలిపారు. జిల్లాలో విజేతలైన వారు రాష్ట్ర స్థాయిలో జరుగు పోటీలలో పాల్గొననునట్లు చెప్పారు.

జాతీయ నాయకుల విగ్రహాలకు జలాభిషేకం

విశాలాంధ్ర-ఒంగోలు : స్వచ్ఛత ఈ సేవలో భాగంగా జలాభిషేకం కార్యక్రమాన్ని మేయర్ గంగాడ సుజాత ప్రారంభించారు. సందర్భంగా మేయర్ మరియు నగరపాలక సంస్థ కమిషనర్ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్దనున్న జాతిపిత మహాత్మ గాంధీవిగ్రహం, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర ఉన్న రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను జలాభిషేకంతో శుభ్రం చేశారు. నగరంలో గల అన్ని విగ్రహాలను శుభ్రపరచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్,మేయర్, సంబంధిత డివిజన్ల కార్పొరేటర్లు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ పాల్గొన్నారు.

పెంఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఒకటో తేదీ తెల్లవారుజామునే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలుగుదేశం మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మరప గుంట్లలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, ఒంగోలు శ్రీను వెలిగండ్లలో జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, రాళ్లపల్లిలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య పింఛన్లను పంపిణీ చేశారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : కీ.శే రిటైర్డ్ స్థానిక ఎంపీడీవో ఎస్.కె బికారి కుమార్తె జరీనా బేగం పుట్టినరోజు సందర్భంగా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు40 దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే నాటక కళాకారులైన మంగళ పూడి చంద్రశేఖర్ నీలం చంద్రయ్య షేక్ సత్తార్ నూక తోటి శరత్ బాబు అప్పికట్ల శేషు లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి జాయింట్ సెక్రటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు ట్రస్ట్ గౌరవ అధ్యక్షురాలు షేక్ హసీనా బేగం షేక్ అమీనా భాస్కర్ సుధారాణి వేమా కవిత ఎస్ ధనలక్ష్మి షేక్ హాజీరా బేగం సభ్యులు ఎస్ మల్లారెడ్డి కొప్పోలు శ్రీనివాసరావు వేమా నాగరాజు కొత్తపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొణిజేడు చెరువుకు శాశ్వత సాగర్ నీరు ఇవ్వాలి

విశాలాంధ్ర-టంగుటూరు : సిపిఎం శాఖ ఐదవ మహాసభ మంగళవారం కొణిజేడులోని ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు పాల్గొన్నారు. ఆంజనేయులు మాట్లాడుతూ కొణిజేటి చెరువుకు సాగర్ నీరు వచ్చే విధంగా శాశ్వత అనుమతులు ఇవ్వాలని ఎన్ఎస్పి అధికారులను డిమాండ్ చేశారు. అరా కొరగా నీళ్లు రావడం వల్ల గ్రామ ప్రజలు దాదాపు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల కన్వీనర్ బి మోజేష్ తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక విజేతలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండల స్థాయి జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్ సంబరాలు 2024 టాలెంట్ టెస్ట్ గవర్నమెంట్ హై స్కూల్ టంగుటూరు నందు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌కి టంగుటూరు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం నిడమనూరు విద్యార్థి పి ప్రేమ్ రక్షిత్ బి భావన ఎం రామ్ చరణ్ ప్రథమ స్థానంలో నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలకూరపాడు విద్యార్థులు పివి భార్గవి ఈ అర్పన వై నిహారిక ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టంగుటూరు విద్యార్థులు డివిఎస్ తేజ వి శ్రావణి న్యూ మానస తృతీయ స్థానంలో నిలిచారు. ప్రథమ స్థానం పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం నిడమనూరు విద్యార్థులు అక్టోబర్ 27వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. అభినందన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మీప్రసాద్ మాట్లా డుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు జగుముఖి సైన్ సంబరాలు పరీక్ష ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. టంగుటూరు పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు పిఎస్ తులసి ప్రభావం మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సమగ్రమైన శాస్త్రీ అవగాహన పెంపొందించుకొని మూఢనమ్మకాలను అరికట్టాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ గద్దల యాకోబు ఉపాధ్యాయులు డి శ్రీధర్ టీవీ శేషయ్య జే వెంకటేశ్వర్లు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పురుషులు మరియు మహిళల విభాగంలో అండర్ 14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకి ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు వి పార్వతి శాంతి మంగళవారం తెలిపారు . పురుషుల విభాగంలో దాసరి సాయి చరణ్ పోలిన హరికృష్ణ మహిళల విభాగంలో నన్నం ఉషారాణి పాలేటి శ్రీ నిత్య ఈ ఎంపికైన విద్యార్థులు రాష్ట్రంలోని విజయనగరం లో జరగనున్న రాష్ట్రస్థాయి జట్లులలో పాల్గొననున్నారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు రత్న కుమారి ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి పార్వతీ శాంతి ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

అధిక రసాయనాలు వాడితే భూములకు ఇబ్బంది..

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు సాగు చేస్తున్న పంటలకు తెగుళ్లు ఆశించినప్పుడు అధిక రసాయనాలు వాడితే దిగుబడి తగ్గటంతో పాటు భూములు చౌడు బారుతాయని మండల ప్రత్యేక అధికారి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏపీఎంఐపి పీవీ రమణ అన్నారు. మండలంలోని వేముల, వేముల బండ గ్రామాలలో మంగళవారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భూము లలో అధిక రసాయన ఎరువులు వాడి పొలాలు చౌడుబారు తాయని అన్నారు. సేంద్రీయ కర్బనం కూడా చాలా తగ్గిపోయిందని తెలిపారు. రైతులు వరి నాట్లు వేసేటప్పుడు కాలిబాటలు వదులుకోవాలన్నారు.

అర్హులందరికి పింఛన్లు

విశాలాంధ్ర-ముండ్లమూరు : అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో పింఛను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ అన్నారు. మండలంలోని పెద్దఉల్లగల్లు ఎస్సీకాలనీలో మంగళవారం జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో ఆర్ జనార్ధన్, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ జిల్లెలమూడి పార్వతి చౌదరి, రెడ్డి మాసు రాఘవులు, కామణి పూర్ణ చంద్రరావు, గోనుగుంట్ల మరియా బాబు, మంచు కిషోర్, మాజీ జడ్పీటిసిలు వరగాని పౌలు, కొక్కెర నాగరాజు, ఒంగోలు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి కొర్రపాటి బుచ్చిబాబు, దేవినేని కోటి, జనసేన మండల అధ్యక్షులు తోట రామారావు, మాజీ సర్పంచి ఇందూరు పిచ్చిరెడ్డి, చావా బ్రహ్మయ్య, కుంట నాగేశ్వరరావు, మాజీ సర్పంచి నిడమానూరు శ్రీనివాసరావు, కాటూరి గురవయ్య, దాసరి మార్కు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన డాక్టర్ నూకసాని

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ,వారి కుమారుడు శ్రీహర్ష ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పర్యాటక రంగానికి సంబంధించి పలు విషయాలను చర్చించడం జరిగింది.

దినకర్‌ను అభినందించిన మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపి 20 సూత్రాల కమిటీ ఛైర్మన్‌గా ఎంపికైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి లంక దినకర్‌ను విజయవాడలోని మాగుంట కార్యాలయంలో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డిలు అభినందించారు. అలాగే విజయవాడ పార్లమెంట్ సభ్యులు కశినేని చిన్ని ని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి కలిశారు.

పనిచేసే చోటు వద్దే సామాజిక పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-సింగరాయకొండ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకటవ తేదీనే సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సింగరాయకొండ మండల శానంపూడి గ్రామపంచాయతీ పరిధిలో సచివాలయ సిబ్బంది కొరతగా ఉన్నందున ఎంపీడీవో ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో వయోభారంతో బాధపడుతున్న వయోజనులకు, దివ్యంగులకు ఇంటి వద్దకు వెళ్లి సామాజిక పింఛన్లు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అర్రిబోయిన రాంబాబు తెలియజేశారు.లబ్ధిదారులు పనిచేసే చోటుకే వచ్చి పింఛన్లు అందించుట పట్ల హర్షం వ్యక్తం చేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి స్థానికులు మందలపు సురేష్,పంతగాని వెంకటేశ్వర్లు బింగినపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో అభివృద్ధి లక్ష్యంగా కోటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మంగళవారం దర్శి నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. దర్శి పట్టణం, 16వ వార్డ్ లో ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నని లబ్ధిదారులకు ఫ్రెండ్స్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన వంద రోజుల్లో సూపర్ సిక్స్ పథకాలు అమలుతో పాటు ఇచ్చిన మాట ప్రకారం మొదటి నెలలో 7000, 4000 చొప్పున ఒకటో తేదీన పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

కొత్త పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోండి
- గొట్టిపాటి లక్ష్మి

దర్శి నియోజకవర్గంలో అరుణ ప్రతి ఒక్కరూ కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వారి అర్హతను బట్టి పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని పార్టీలకు అతీతంగా కచ్చితంగా ఈ పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆయా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు దర్శి నియోజకవర్గం పట్టణంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పెద్దదోర్నాల మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయాన్నే యర్రగొండపాలెం తెదేపా ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర టి. ఎన్. టీ యు సీ.ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6 గంటల నుండి అధికారులు పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అలాగే చిన్న గుడిపాడు గ్రామంలో, దొడ్డ శేషాద్రి, అసనా బాద్ గ్రామంలో ఈదర మల్లయ్య, మరియు పలు గ్రామాలలో టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, పింఛన్లను పంపిణీ చేశారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చరిత్ర సృష్టించారని, పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం లోని కటాకనిపల్లి, రామ చంద్రకోట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డీ.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామంలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంటలను సందర్శించి రైతులతో వేప గింజల కాషాయం తయారు చేపించడం జరిగింది. అలాగే మిరప పంటలో తామర పురుగు నివారణకు వేప గింజల కాషాయం పిచికారీ చేయాలన్నారు.

ముందస్తు దసరా వేడుకలు

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలోని ఎస్విఎన్ఆర్ఎం ఎయిడెడ్ పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి శరన్నవరాత్రుల ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులు దసరా ప్రాముఖ్యత వివరిస్తూ నాటికలు, అమ్మవారి వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ రేవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ ఎం.జయరావు

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐగా మోపర్తి జయరావు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు మునుపు తిరుపతి జిల్లా వాకాడ ఎస్ఐగా పనిచేస్తూ ప్రమోషన్ నిమిత్తం గిద్దలూరు ఇన్‌స్పెక్టర్‌గా రావడం జరిగింది. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ కొండారెడ్డి కంభంకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ సీఐ ఎంజె రావును స్టేషన్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.

పంటలపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పంటలపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలని యర్రగొండపాలెం వ్యవసాయ శాఖ అధికారి శేషారెడ్డి తెలిపారు. మంగళవారం గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- గద్దపాటి విజయరాజ్

విశాలాంధ్ర-ఒంగోలు : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని జిల్లా పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీఓ హాల్‌లో మంగళవారం సదస్సు నిర్వహించారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దళిత క్రైస్తవులకు యస్సీ హోదా కల్పించు విషయంలో జస్టిస్ కెజి బాలకృష్ణన్ కమిటీని నియమించింది. ఆ విషయమై ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గద్దపాటి విజయరాజ్ సెప్టెంబర్ నెల 6 తారీఖున జస్టిస్ కెజి బాలకృష్ణన్ నివాసంలో గంటన్నర పైగా చర్చించిన మీదట దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని నివేదిక సమర్పించారు.ఈ సందర్భంగా దళిత క్రైస్తవులను చైతన్య పరుస్తూ భవిష్యత్ లో ఆచరించవలసిన కార్యాచరణ సిద్ధం చేయడానికి ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బ్రదర్ గద్దపాటి విజయరాజు విచ్చేశారు. వక్తలు మాట్లాడుతూ భారతదేశంలో దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభుత్వాలు నోరు తెరవాలని న్యాయం జరిగే వరకూ దళిత క్రైస్తవులు నిద్రపోరని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగం తన ప్రజలకు ఇచ్చిన మత స్వేచ్ఛను కల రాస్తూ 1950 ప్రశంసల ఆర్డర్ మూడో పేరాను తొట్టి దారిన ప్రవేశపెట్టి దేశంలోని దళితులు హిందువులుగా ఉంటేనే ఎస్సీ హోదా ఉంటుందని ఇతర మతాలకు వెలితే ఎస్సీలుగా పరిగణించబడరని అన్యాయమైన చట్టాన్ని చేశారు. అయితే 1956వ సంవత్సరములో సిక్కులకు మినహాయింపునిచ్చి 1990 సంవత్సరములో బౌద్ధులకు మినహాయింపునిచ్చి నేటికిని 74 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నప్పటికిని క్రైస్తవులుగా మారిన దళితులకు అన్యాయం చేస్తూ ఎస్సీ హోదాకు దూరం చేశారు.ఈ విషయమై కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో కమిషన్లు వేశారు అన్ని కమిటీలు కూడా ఏకతాటిగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వడం సమంజసం అని నివేదిక ఇచ్చారు. అయినప్పటికిని నేటికిని ఏ ప్రభుత్వం కూడా చొరవ చూపకుండా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా అందరిని ద్రాక్ష గానే చేశారు. ప్రస్తుతం ఈ విషయమై వేసిన కేజీ బాలకృష్ణన్ కమిటీ చైర్మన్ జస్టిస్ కేజీ బాలకృష్ణ ని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గద్దపాటి విజయరాజు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వానికి రికమండేషన్ సమర్పించాలని జస్టిస్ కేజీ బాలకృష్ణన్ నివాసంలో గంటన్నర పాటు సుదీర్ఘంగా చర్చించిన మీదట నివేదిక నివ్వడం జరిగింది. దళిత క్రైస్తవులను చైతన్యపరిచి ఎస్సీ హోదా సాధన వైపు ఏకతాటిపై నడిపించుటకు భవిష్యత్ కార్యాచరణ సిద్ధపరచడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశారు. దేశంలోని అగ్రకులాల వారు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే వారు ఒసీలుగానే పరిగణించబడతారు బీసీలు క్రైస్తవ మతాన్ని స్వీకరించినట్లయితే బీసీలు గానే పరిగణించబడతారు. ఎస్టీలు క్రైస్తవ మతాన్ని స్వీకరించినట్లయితే ఎస్టీలుగానే పరిగణించ బడతారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ నాగేంద్ర కుమార్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బిషప్ సాంసన్, పాస్టర్ యూనియన్ ప్రెసిడెంట్,బ్రదర్ ఎస్ ఐజక్ బాబు, మన్న చర్చి సుదర్శన్, పాలపర్తి విజేష్ రాజు, ప్రసాద్ బాబు, లివింగ్ స్టన్, కొడవటికంటి సామ్రాట్,శామ్యూల్ కృపాకర్, ఎద్దు శశి భూషణ్, స్టూడెంట్ జె ఏ సి అధ్యక్షులు రాయపాటి జగదీష్, దళిత్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల కుల జనగణన మహాధర్నా విజయవంతం చేయండి

– బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 9వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరగబోవు బీసీల కుల జనగణన నిర్వహించాలని కోరుతూ మహాధర్నా కర పత్రిక లను బహుజన సమాజ్ పార్టీ నియో జకవర్గ ఇన్‌ఛార్జ్ గుదే రాజారావు ఆధ్వర్యంలో కరపత్రా లను నాయకులతో కలిసి ఆవిష్కరించారు.బీసీల కుల జనగణన కోరుతూ విజయవాడలో జరుగు మహాధర్నా విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వర రావు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో కులగణన నిర్వహించి బీసీలకు జనా భాను బట్టి పార్లమెంట్,అసెంబ్లీలలో సీట్లు కేటాయి ంచాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో కులగణన నిర్వహించి స్థానిక సంస్థలలో నామినేటెడ్ పోస్టులలో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ఉద్యోగాల్లో బీసీ జనాభాని బట్టి కోటాలను నిర్ణయించి బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. బీసీల సంక్షేమం రాజ్యాధి కారం కోరుకునే పార్టీ బహుజన సమాజ్ పార్టీ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలు ఏకమైతే ఈ రాష్ట్రానికి ఒక బీసీ ముఖ్యమంత్రిగా చూడొచ్చని బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. 9వ తేదీన జరగ బోవు మహా ధర్నాకు నియోజకవర్గంలో ఉన్న బీసీలు హాజరై ఈ మహా ధర్నను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తమల పాకుల భాస్కరరావు, ఆదాము, డి.ఎస్ రాజు, యారం రాజు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ మండల స్థాయి పరీక్ష

విశాలాంధ్ర – నిజాంపట్నం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు – 2024 మండల స్థాయి పరీక్షను మంగళవారం నిజాం పట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా జెవివి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.హరిబాబు, ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని ఏడు ప్రభుత్వ,మూడు ప్రైవేటు పాఠశాలలు పోటీ పడగా ప్రభుత్వ విభాగం నుండి నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రథమ, అడవులదీవి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ద్వితీయ స్థానాలు సాధించగా ప్రైవేట్ విభాగం నుండి నిజాంపట్నం ఆల్ కమర్ క్రియేటివ్ అకాడమీ స్కూల్ విద్యార్థులు ప్రథమ, నిజాంపట్నం ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానాలు సాధించారని తెలిపారు.ప్రథమ స్థానం సాధించిన పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 27న జిల్లా స్థాయిలో పరీక్ష ఉంటుందని చెప్పారు. హెచ్ఎం శ్రీమన్నారాయణ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.వినయ్ కుమార్,యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సి హెచ్ బాపయ్య హాజరవగా యూటీఎఫ్ మండల అధ్యక్ష, రామకృష్ణ, మహేష్, రంగారావు, ఉపాధ్యా యులు శివ శంకరరావు, రమేష్, మాధవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రబాలెం, తిమ్మనపాలెంలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొరిశపాడు : మండలంలోని ఎర్రబాలెం,తిమ్మనపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహి చినట్లు వ్యవసాయ అధికారి పి.శ్రీనివాస రావు తెలిపారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవసాయ సహాయక సంచాల కులు కె.ధనరాజ్ మాట్లాడుతూ ఈ క్రాప్ ప్రాధాన్యత, ఈ కేవైసీ చేసుకొని ఖరీఫ్‌లో ఏదైనా తప్పులు జరిగి ఉంటే సరిదిద్దు కోవాలని రాండంగా సూపర్ చెకింగ్ చేస్తున్నామని రైతులకు తెలిపారు. అనంతరం కంది పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకులు షరీఫ్ సాహితి ఏఎంసి సూపర్వైజర్ రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-కర్లపాలెం : కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లో హెల్మెట్ విని యోగంపై ద్విచక్ర వాహన చోదకులకి అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిఎస్పి రామాంజనే యులు, సీఐ హరికృష్ణ,కర్లపాలెం ఎస్సై రవీందర్ వాహన వినియోగదారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రామాంజనేయులు మాట్లాడుతూ హెల్మెట్ యొక్క ప్రాధాన్యతను వివరించారు.హెల్మెట్ ధరించుట వలన మిమ్మల్ని మీరు రక్షించుకోవటమే కాకుండా మీ కుటుంబాలను కూడా కాపాడుకున్న వారవుతారని తెలియజేశారు.హెల్మెట్ ధరించాలని అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారులు లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-చీరాల : విద్యార్థి దశ నుంచే దేశంపట్ల దేశభక్తిని పెంపొందించుకోవాలని కస్తూరిబా గాంధీ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానో పాధ్యా యులు టి.కృష్ణమోహన్‌రావు అన్నారు. విద్యార్థులలో దేశభక్తిని పెంపొం దించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన వీర్ గాధ ప్రాజెక్టులో భాగంగా 8,9వ తరగతి విద్యార్థులకు స్వాతంత్ర సమర యోధుల చిత్రాలను గీయడంలో పోటీలు నిర్వహించారు. మేఘన, పల్లవి, భాగ్యశ్రీ, తొమ్మిదవ తరగతిలో త్రినేత్రి, హేమశ్రీ విజేతలుగా నిలిచారు. ఉపాధ్యాయులు ప్రభాకర్రావు బహుమతులను అందించారు.

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర – బాపట్ల : బావపూరి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం ఎన్జీఓ హోమ్‌లో ఘనంగా నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్,ఎన్టీఆర్ అవార్డు గ్రహీత కె.ఎస్ టి.సాయి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో 150 పడకలతో సౌకర్యవంతమైన వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలని, డే కేర్ సెంటర్లు,రవాణా చార్జీల్లో రాయితీ, ప్రయా ణంలో ప్రత్యేకించి సీట్లు కేటాయించాలన్నారు. బాపట్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్‌కు ఒక భవనము,స్థలము కల్పించవలసినదిగా కమిషనర్‌కు సీనియర్ సిటిజన్స్ వినతిపత్రం అందజేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు జీ.వి.బ్రహ్మం, కోటి సుబ్బారావు, దీవి శ్రీనివాస మూర్తి, రావూరి నరసింహ వర్మ,పిఎస్ ఆనందకుమార్ తదితరు లను ఘనంగా మెమెంటాలతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్‌రెడ్డి, బొలగాని వెంకటేశ్వర్లు, శాంతారామ్, సిద్ధయ్య,బందా బాబు, పి.సి.సాయిబాబా, డాక్టర్ శ్రీనివాసులు, పి.చిన వీరరాఘవులు అమూల్యమైన సందేశం అందించారు.

చీరాలలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర – చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి,సాల్మన్ సెంటర్ గ్రామ పంచాయితీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వరినాట్లు వేసే పొలాలను మండల వ్యవసాయ అధి కారి ఐ.సుమతి ఆధ్వర్యంలో సందర్శించి అవసరమైన సలహాలను రైతులకు అందించారు. ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు.పశు వైద్యాధికారి కృష్ణవేణి పశువుల భీమా గురించి తెలిపారు.పశువుల దాణా రాయితీపై లభ్యత గురించి,పశుపోషణ గురించి తెలిపారు. పశువులకు, గొర్రెలకు ఈ నెల 25వ తేదీ నుండి నట్టల నివారణ మందు ఇస్తున్నట్లు తెలిపి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రమ్య,హెప్సిబా, లావణ్య, వెటర్నరీ సిబ్బంది ఎం.రమేష్,ఏవి అశ్విని,అనూహ్య,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర – పిట్టలవానిపాలెం : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ అన్నారు.సీఎం చంద్రబాబు ఆశయంతో, బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని సంగుపాలెం గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో డాక్టర్ గ్లోరి యానెట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో కలసి ఆమె పెన్షన్ లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో సీఎం చంద్రబాబు ఆశయం, ఎంఎల్ఏ నరేంద్ర వర్మ లక్ష్యంతో ఈరోజే నూరు శాతం పింఛన్ల పంపిణీ చేయాలని ఉద్దేశంతో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందిని అభినందిస్తూ, ఈ సందర్భంగా పింఛన్ దారులు హర్షం వ్యక్తం చేస్తూ ఇది మంచి ప్రభుత్వం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన జేఏసీ కన్వీనర్ పాలేరు

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు మండలంలోని కురప్పా లేనికి చెందిన పర్చూరు నియోజకవర్గ యాదవ జేఏసీ కన్వీనర్, టీడీపీ నాయకులు పాలేరు నాగరాజు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర – యద్దనపూడి : ర్యాగింగ్ ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై రత్నకుమారి అన్నారు.యద్దనపూడి ఉన్నత పాఠశాలలో ఎస్సై రత్నకుమారి విద్యార్థినుల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థినులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వం పోలీసుశాఖ విద్యార్థినులు, మహిళల భద్రత గురించి అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇంట్లో బంధువుల నుంచి, పాఠశాలలో, వీధులలో ఆకతాయిలతో, పొరుగు వారితో వేధింపులు, ఎదురైతే తల్లిదండ్రులకు, పోలీసు వారికి తెలియ చేయాలన్నారు. తెలియని వారితో చాటింగ్‌లు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యమ్. దేవేంద్రరావు, ఉపాధ్యాయులకు పాలపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

స్టీలు బల్లలు, బీరువా వితరణ

విశాలాంధ్ర-వేటపాలెం : మండలం పరిధిలోని అక్కయ్య పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చీరాల క్షీరపురి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ ఐతా రవీంద్రనాథ్, వారి కుమారుడు శ్రీరామ కృష్ణ మధ్యాహ్న భోజన నిమిత్తం పాఠశాల వినియోగార్థం రెండు స్టీలు బల్లలు, పాఠశాల రికార్డులు భద్రపరచు నిమిత్తం ఒక ఇనుప బీరువాను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్య యులు శ్రీనివాసరావు, జయరావు శ్రీనివాసులరెడ్డి, అనురాధ, అంజమ్మ, బాల సుబ్రమణ్యం ఖమరున్నీసా బేగం విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పర్చూరు: తలసీమియా చిన్నారుల కొరకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక రోటరీ భవన్‌లో మంగళవారం తోకల నాగయ్య, సుబ్బాయమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు కొమ్మాల పాటి మనోజ్ కుమార్, లక్ష్మీసుమ దంపతుల ఆర్థిక సహకారంతో, గుంటూ రుకు చెందిన తలసీమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. తోకల మాట్లాడుతూ ఔత్సాహికులు 50 మంది రక్తదానం చేశారని, వారికి ధన్యవాదాలు తెలి పారు. రోటరీ ప్రతినిధులు రాయల శ్రీని వాసరావు, తేళ్ళ రమేష్ చంద్ర, కోమటిఅంజనేయులు, బ్లడ్ సెంటర్ ప్రతినిధి శివాజీ, సిబ్బంది ఉన్నారు.

కుట్టు మిషన్ అందజేత

విశాలాంధ్ర – బాపట్ల : గ్రామీణ మహిళలకు కుటుంబ ఆర్థిక సుస్థిరత, నైపుణ్యంతో కూడిన ఉపాధికల్పన ద్వారా సాధ్యమని ఎస్ టు నీడి ఫౌండేషన్ డైరెక్టర్ తోట సురేష్‌బాబు అన్నారు. మంగళ వారం పిల్లి ద్రాక్ష వల్లికి ఉచిత కుట్టు మిషన్ అందించారు. పుట్టిన ఊరిపై మక్కువ, సామా జిక బాధ్యతతో, సహాయార్థుల ఆర్థికస్థితి, అవసరాలను ప్రమాణి కంగా పరిగణిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సంస్థ డైరెక్టర్ సురేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణలో 25 ఏళ్లు అపార అనుభవం ఉన్న శిక్షకురాలు కుందేటి శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

4వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ టౌన్ మునిసిపల్ నాలుగో వార్డ్ గోవాడ వారి వీధి, మిరియాల వారి వీధిలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం వార్డ్ టీడీపీ అధ్యక్షులు రాచా బత్తుని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలు,స్టిక్కర్లు,ఆవిష్కరించి గోడలపై స్టిక్కర్లు అంటించి, కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. దివ్యాంగులకు రూ.6000లు, వితంతువులకు వృద్ధులకు రూ.4000 చొప్పున పెన్షన్ మొత్తాలను నగదు రూపంలో అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం 100 రోజులు పాలన మంచి పాలన మంచి ప్రభుత్వం అంటూ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయా లని, ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు అందే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఇచ్చే పథకంలో భాగంగా దీపావళికి ఒక సిలిండర్ అందజేస్తు న్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు మన వంతు సహాయ సహకా రాలు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని శ్రీనివాసరావు ఈ సందర్భంగా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగి శ్రీనివాసరావు, వార్డు ప్రజలు ఎం.సరోజిని, ఆర్.జానకి దేవి,డి.నాగలక్ష్మి, డి. వెంకట్రావు, ఏ.స్వరాజ్యలక్ష్మి, టి.జయలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమతుల యాజమాన్య పద్ధతులపై నాణ్యమైన దిగుబడులు

విశాలాంధ్ర - అద్దంకి : సమతుల ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించి నాణ్యమైన దిగుబడులు సాధించాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాధాకృష్ణ తెలి పారు. మంగళవారం చిన్న కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో శాస్త్రవేత్త మాట్లాడుతూ యూరియా అధికంగా వాడటం వలన చీడపీడలు ఎక్కువగా వస్తాయని యూరియాతో పాటు పటాస్ ఎకరాకు 20 కేజీలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమ ంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్, వ్యవసాయ అధికారి వెంగళకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పత్తి, మిర్చి సాగులో సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు పత్తి,మిర్చి పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ అధికారి చల్లగుండ్ల ఆదినారా యణ అన్నారు.మండలంలోని జాగర్లమూడి గ్రామంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి, మిరప పంటలలో ఖర్చులను తగ్గించుకోవడం, వలన మెరుగైన దిగుబడులు సాధించవచ్చునన్నారు. రైతులకు పంట వ్యయాన్ని తగ్గించేందుకు పలు మార్గాలను సూచించారు. సస్యరక్షణ, ఎరువుల సమర్థవంతమైన వినియోగం, నీటి నిర్వహణ వంటి అంశాలను చర్చించి పత్తి, మిరప పంటలలో అధిక దిగుబడులు వ్యవసాయ రంగంలో సుస్థిరత సాధించవచ్చున్నారు. రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సెయింట్ మార్క్స్‌లో ముందస్తు దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు దసరా ఉత్సవాలును మంగళవారం ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచిసాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే దసరా నవరాత్రులను గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ ఎం జయకుమార్ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆధునిక హంగులతో సూర్యలంక మెరైన్ స్టేషన్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు సూర్యలంక మెరైన్ పోలీసు స్టేషన్‌లో కొత్తగా భాధ్యతలు చేపట్టిన సీఐ లక్ష్మరెడ్డి స్టేషన్ పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మెరైన్ స్టేషన్ రూపు రేఖలు మారుస్తున్నామని సీఐ లక్ష్మరెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే బాపటతో పాటు గ్రామీణ ప్రాంతాలతో,సూర్యలంక తీరం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సూర్యలంక ఉన్న స్థితిగతులను అడిగి తెలుసుకున్నారన్నారు.మెరైన్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు పర్యావరణాన్ని రక్షించేందుకు మొక్కలు నాటి పెంచాలని,సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని మద్యం సేవించిన వారిని సముద్రం లోనికి వెళ్లకుండా నియంత్రణ చేయాలని, ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆదేశించారన్నారు.స్టేషన్ పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కావూరి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పోలీస్ సిబ్బంది సహాయంతో భవిష్యత్తులో ఫలాలు అందించే కొబ్బరి,జామ,నేరేడు వివిధ మొక్కలు నాటి మెరైన్ స్టేషన్ రూపు రేఖలను మార్చామన్నారు.

మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మానవ వికాసానికి సైన్సు ఎంతగానో దోహద పడుతుందని గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కవిత అన్నారు. మంగళ వారం పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సంబరాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు.భావి శాస్త్రవేత్తలుగా విద్యార్థులు ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో మొత్తం 16 టీములు పాల్గొనగా ప్రభుత్వ పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుళ్లపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజోలు ప్రభుత్వ పాఠశాలలైన పబ్లిక్ స్కూల్ గూడవల్లి హోలీవుడ్ వరల్డ్ స్కూల్ జిల్లా పోటీలకు ఎంపికయ్యాయని తెలిపారు.వీరికి ఎన్నారై ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఉప్పల సాంబశివరావు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమ ంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, విశ్వేశ్వర రావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ సుభాని, వాకా శ్రీనివాసరావు, రాజబాబు, మురళి, లక్ష్మణ్, కుంచ వెంకట రామ మోహన్‌రావు, జే. వివిఆడిట్ కమిటీ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

నగరం ఎక్సైజ్ సీఐగా శ్రీరామ్ ప్రసాద్

విశాలాంధ్ర - నగరం : నగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐగా ఎం.శ్రీరామ్ ప్రసాద్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా నరసరావుపేటలో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న అయన నగరంకు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా శ్రీరామ్ ప్రసాద్ మాట ్లడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీని సక్రమంగా, పక్కాగా అమలు చేయడంతో పాటు ఎక్కడా అక్రమ మద్యం విక్రయాలు జరగకుండా, బెల్ట్ షాపులు నిర్వహణ లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు ఎక్సైజ్ సిబ్బంది, పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : గుంటూరు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జిల్లా జడ్జి వైవిఎస్ బిజి పార్థసారథి,గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి టీ.లీలావతి, ఆదేశాల మేరకు మంగళవారం భట్టిప్రోలు మండలం పల్లె పాలెం గ్రామంలో ఇటీవల వరదల కారణంగా తమ తమ స్కూల్ పుస్తకాలు పాడైపోయాయని జిల్లా జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి రేపల్లె సీనియర్ సివిల్ జడ్జ్ టి.వెంకటేశ్వర్లుకు విషయం తెలియజేయడంతో స్పందించిన రేపల్లె మండల న్యాయ అధికార సంస్థ చైర్మన్ టి.వెంకటేశ్వర్లు మంగళవారం పల్లెపాలెం గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగారావు, మండల విద్యాశాఖ అధికారి దేవరాజ్, హెచ్ఎం నరసింహారావులు, సంబంధిత ఉద్యోగులు, గ్రామస్తులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎండు తెగులుపై అప్రమత్తం

విశాలాంధ్ర-దొనకొండ: రైతులు ఎండు తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండలంలోని పి.వెంకటాపురం, ఇండ్ల చెరువు గ్రామాల్లో ప్రత్తి, కంది, మిరప, పొగాకు పంటలను మంగళ వారం పరిశీలించారు. ప్రత్తిలో ఎండు తెగులును గుర్తించి కాపర్ ఆక్సీక్లోరైడ్ 5 గ్రాములు లేదా రెడోమిల్ 3 గ్రాములు లీటర్ నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా నాలుగు వైపులా పోయాలన్నారు. వ్యవసాయ సహాయకులు విన్నీబాబు, గ్రామ రైతులున్నారు.

3 నుండి దసరా నవరాత్రుల ఉత్సవాలు

విశాలాంధ్ర - రేపల్లె : దేవి శరన్న నవరాత్రులు ఈనెల మూడో తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీశారదాంబ అమ్మవారి దేవాలయ నిర్వాహకులు తెలిపారు.అదే విధంగా చంద్రమౌళి పార్క్ పక్కనగల శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో కూడా ఈనెల 3 నుండి 12వ తేదీ వరకు దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా అమ్మవారికి రోజుకొక అవతా రంలో అలంకరణ, విశేష పూజలు, అర్చనలు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. శ్రీబూర్గులమ్మ గ్రామ దేవత దేవాల యంలోను, శ్రీకన్యకా పరమేశ్వరి ఓల్డ్ టౌన్ ఉమామహేశ్వర స్వామి ఆలయంలోనూ, వేణుగోపాలస్వామి దేవాలయాల్లోనూ, రైలుపేట రాజరాజేశ్వరి దేవాలయంలోనూ, స్వయంభు రామలింగే శ్వర స్వామి దేవాలయంలోనూ, అరవపల్లి రోడ్‌లో వెంచేసి ఉన్న శ్రీకనకదుర్గమ్మ దేవాలయంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు 12వ తేదీ వరకు జరుగుతాయని ఆలయాల నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో, ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు.

సేవ్ ద గర్ల్ చైల్డ్ అంశంపై విద్యార్థులకు పలు పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల : అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించు కొని వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశా లలో 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సేవ్ ద గర్ల్ చైల్డ్ అనే అంశంపై జిల్లాస్థాయిలో వ్యాసరచన,డిబేట్ చిత్రలేఖనం పోటీలు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. వ్యాస రచనలో నగరం మండలం జడ్పీహెచ్ఎస్ ఉల్లిపాలెంకు చెందిన కేవిల్ సింధూర ప్రథమ స్థానం, జె పంగులూరు మండలం జడ్పీహెచ్ స్కూల్ బూదవాడకు చెందిన జీవి ఫణిసాయిప్రజ్ఞ ద్వితీయ స్థానం, చీరాల మండలం ఈపురుపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన కే తేజశ్రీ తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. డిబేట్‌లో జె పంగులూరు మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ చందలూరుకు చెందిన సీహెచ్ గాయత్రి ప్రథమ స్థానం, భట్టిప్రోలు మండలం వీపి అండ్ జి ఎస్ఎం హైస్కూల్ సూరేపల్లికు చెందిన ఎస్ నవ్య ద్వితీయ స్థానం, నగరం మండలం జడ్పీహెచ్ఎస్ ఉల్లిపాలెంకు చెందిన జి.కవిత తృతీయ స్థానాన్ని సాధించారు. చీరాల మండలం ఈపురుపాలెం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వి.మణిచందన ద్వితీయ స్థానం, చెరుకుపల్లి మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ గుళ్ళపల్లి కి చెందిన డి బ్రహ్మారెడ్డి తృతీయ స్థానాన్ని పొందారు. వైద్య, ఆరోగ్యశాఖ డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ మీడియా ఆఫీసర్ టి. మరియమ్మ సందర్శించారు. విజేతలను కే నారాయణ రావు అభినందించారు జిల్లా సైన్స్ అధికారిమహమ్మద్ సాదిక్ పర్యవేక్షించారు.

అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి నెల ఒకటవ తేదీన వృద్ధులకి, వికలాంగులకు, వితంతువులకి, ఇతరులకు పెన్షన్స్ పంపిణీ చేయడం జరుగుచున్నదని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటల నుండి మండలంలోని ప్రతి గ్రామంలో అధికారులు ఇంటి వద్దకు వచ్చి పెన్షన్స్ ఇస్తుండడంతో అవ్వ తాతల ముఖాల్లో ఆనందం కనిపిస్తున్నద న్నారు. మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని పలు వీధులలో పెన్షన్లు పంపిణీ చేయడం పరిశీలించారు. ఇది మంచి ప్రభుత్వం అని ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను నరసిం హులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, మండ్ల రమణయ్య, అల్లూరి మాల్యాద్రి, అడుసుమల్లి సురేష్ బాబు, మెలింగి జనార్ధన్ తెలుగుదేశం పార్టీ నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కారం...

బొరిగొర్ల ఉషామురళీ, ఎంపీపీ

విశాలాంధ్ర-దొనకొండ: అధికారులు, ప్రజా ప్రతి నిధులు సమన్వయంతో సహకరించుకుంటే సమ స్యలు పరిష్కారమై మండల అభివృద్ధి జరుగుతుం దంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏది ఉన్నప్పటికీ పథకాలను అమలు పరిచే బాధ్యత అధికారులపై ఉందని, పని చేస్తున్న గ్రామాల ప్రజాప్రతినిధుల సహాలు తీసుకుంటూ అభివృద్ధే లక్ష్యంగా, నూటికి నూరు శాతం పథకాలు ప్రజలకు చేరేలా పని చేయాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక అవగా హన కల్పించాలంటూ అధికారులకు సూచించారు. దొనకొండలో శిథిలమైన విద్యుత్ స్తంభాలను, రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాలను తొలగించాల ంటూ సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నదేవానంద్ సభ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఏఈ నాగూర్‌వలి మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన విద్యుత్ లైన్లు, నూతన స్తంభాలు, 67 కేవీ ట్రాన్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేస్తున్నామని, గత 6 నెలల నుండి జరుగుతున్న ఈ పనుల్లో కొన్ని గ్రామాలు ఇప్పటికే పూర్తయినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గృహాలకు రాయితీపై సోలార్ యూనిట్‌లను అందిస్తున్నట్లు ఏఈ వివరించారు. గ్రామాల్లో 25 మిని గోకులం యూనిట్లు మంజూరవగా 50 దర ఖాస్తులు వచ్చాయని అర్హులైన వారికి ఉన్నతాధి కారులు మంజూరు చేస్తారంటూ పశు వైద్యురాలు కరిష్మా తెలిపారు. 5 ఎకరాల్లోపు పొలం కలిగిన వారు పండ్ల మొక్కలకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ దేవయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎన్.సాంబశివరావు, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వ సామాజిక భద్రత కింద వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర పింఛన్ల దారులకు అక్టోబర్ నెలలో అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాతతో కలసి పాల్గొన్నారు. మంగళవారం ఒంగోల్‌లోని 15వ డివిజన్లోని రాంనగర్, అన్నవరప్పాడులో అధికారులు, వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్ సొమ్ము అందజేశారు. కలెక్టర్ వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ గోపి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.3 కోట్లు మంజూరు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని 21 గ్రామపంచాయతీలకు ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిలమానాలకు నిధులు మంజూరు అయ్యాయని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ మంగళవారం తెలిపారు. ఉమామహేశ్వరపురం 19 లక్షలు, పూరిమెట్ల 14 లక్షలు, మారెళ్ళ 15 లక్షలు, ముండ్లమూరు 18 లక్షలు, నాయుడుపాలెం 10 లక్షలు, పోలవరం 14 లక్షలు, సింగనపాలెం 15 లక్షలు, శంకరాపురం 15 లక్షలు, తూర్పు కంభం పాడు 9 లక్షలు, నూజిలపల్లి 10 లక్షలు, పులిపాడు 24 లక్షలు, బృందావనం 8లక్షలు, కెల్లంపల్లి 17 లక్షలు, పెదఉల్లగల్లు 14 లక్షలు, వేముల 9లక్షలు, వేముల బండ 15 లక్షలు, పసుపుగల్లు 24 లక్షలు, ఈ దర 17 లక్షలు, బొప్పూడివారిపాలెం 9లక్షలు, భీమవరం 18 లక్షలు, జమ్మలమడక 15 లక్షలు, నిధులు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన పనులు పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు.

రైతులకు సాంకేతిక పరిజ్ఞానం

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులకు వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం చేరువ చేసి వ్యవ సాయం ఖర్చు తగ్గించి రాబడి పెంచేందుకే పొలం పిలు స్తుంది కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వ్యవసా యాధికారి ప్రసాదరావు తెలిపారు. దోసకాయల పాడు, లక్కవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కంది పంటలో నల్లి నివారణ చర్యల గురించి తెలిపారు. పశువైద్యాధికారి రాంబాబు మాట్లా డుతూ వ్యాధుల బారిన పడకుండా ఉండేం దుకు పశు వులకు టీకాలు వేయించాలని ఆవశ్యకత గురించి వివరిం చారు. సర్పంచి కె శివలక్ష్మి, వీఏఏలు బార్గవి, వీరాంజనే యులు, వీఏఏలు మనీషా, అంకయ్య, ఎంఐ అమృత , సర్వేయర్ ప్రసన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

సత్యానికి ప్రతిరూపం సైన్స్

విశాలాంధ్ర-గిద్దలూరు : జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి సైన్స్ పరీక్ష స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు డాక్టర్ భూమా బాల నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సైన్సు సత్యానికి ప్రతిరూపమని, శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, సంస్కరణ వాదాన్ని, శాస్త్రీయ పరిశీలన పెంపొందించ చడం ప్రతి పౌరుని విధి అని చెప్పిన భారత రాజ్యాంగ ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాల కన్నా విశిష్టమైనది అన్నారు. డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ విద్యా ర్థులను చెకుముకి సైన్స్ సంబరాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, పాఠశాల యాజమాన్యా లను, ఉపాధ్యా యులను అభినం దిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులలో సృజనాత్మకత, ఊహాశక్తిని పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి చెకుముకి సంబరాలలో పాల్గొన్న 21 టీమ్‌ల ఫలితాలను ప్రకటించారు. అతిథుల మధ్య చెకుముకి మండల స్థాయి ప్రశ్నాపత్రాల విడుదల జరిగింది. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు బి అను రాధ, కంటి వైద్యులు జి సుదర్శన్ రెడ్డి, కరస్పాండెంట్ పివి తిరుపతిరెడ్డి, ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు కె. రామిరెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు డి.జి.బ్రహ్మా నందరెడ్డి, కొండేటి రాజా, వివిధ పాఠశాలల ప్రతి నిధులు, ఉపాధ్యా యులు హాజరయ్యారు. మండల స్థాయి చెకుముకి సైన్ సంబరాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ, ద్వితీయస్థానాలను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కైవసం చేసుకుంది. తృతీయ స్థానాన్ని జిల్లా పరిషత్ పాఠశాల, కృష్ణం శెట్టి పల్లె కైవసం చేసుకుంది. ప్రైవేటు పాఠశాలల్లో ప్రథమ తృతీయ స్థానాలను సూర్య విద్యా నికేతన్ గెలుపొందగా, ద్వితీయ స్థానాన్ని అరుణోదయ స్కూల్ కైవసం చేసుకుంది. విద్యార్థులకు ప్రశంశాపత్రాలు, మెమెంటోలు, పుస్తకాలు, ప్యాడ్స్, పెన్నులు ప్రధానం చేశారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల స్థాయిలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత సీఎస్‌పురం నందు స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్ష జరిగింది. ఈ పరీక్ష పేపర్‌ను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు షేక్ ఖాదరునిషా బేగం చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ పరీక్షకు మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థులు షేక్ హామీదా, గుర్రం సుప్రజా, మేకల మనోహర్‌ల టీమ్ విజేతలుగా నిలిచింది. ఈ బహుమతులు మానవ హక్కుల సంఘం చైర్మన్ షేక్ గౌస్ సౌజన్యంతో అందించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగినేని తిరుప తయ్య, ట్రైనర్ డి. నాగేశ్వరరావు అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు ఉపాధి హామీ పనులు గుర్తింపునకు గ్రామ సభలు

విశాలాంధ్ర-తాళ్లూరు : 2025-26 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్ట బోవు పనుల గుర్తింపునకు తాళ్లూరు మండలంలోని 16 పంచాయితీ లలో బుధవారం గ్రామ సభలు నిర్వహించను న్నట్లు ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ సానికొమ్ము సత్యం తెలిపారు. ఆయా సభలలో ప్రజలు పాల్గొని పంచాయితీ పరిధిలో అవసరమైన పనుల వివరాలు గ్రామ సభలో తెలిపాలని ఏపీఓ మురళి కోరారు.

విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీస్తున్న జనవిజ్ఞాన వేదిక

విశాలాంధ్ర-పామూరు : గత 30 సంవత్సరాల నుండి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులలో దాగిఉన్న నైపు ణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందయ మని ఎంఈఓ 2 జి కరుణ కుమారి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహిం చారు. ప్రభుత్వ, ప్రైవేటు 15 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రములను జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ చెన్న కృష్ణయ్య ఆవిష్కరించారు. చెకుముకి సంబరాల పేరుతో ఈ టెస్టులు నిర్వహించి విద్యార్థుల నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని వెలికి తీసి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందనన్నారు. అందుకు సహకరిస్తున్న విద్యా సంస్థలకు పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.అలాగే మూఢ విశ్వాసాలు, ఆచారాలు, సాంప్రదాయాలకు, శాస్త్రీయ ఆలోచనలు, శాస్త్రీయ భావాలు పెంపొందించు టకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి కే శంకర్ అధ్యక్షత వహించారు. పాఠశాల హెచ్ఎం రామస్వామి జన విజ్ఞాన వేదిక నాయకులు బ్రహ్మారెడ్డి ఐజాక్ పాల్గొన్నారు.

పెద్దవరం బోధనపాడులో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పెద్దవరం బోధనపాడు రైతు సేవ కేంద్రం పరిధిలో నమః శివాయపురం గ్రామాల యందు మంగళవారం మండల వ్యవసాయ అధికారి పి మధు బాబు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో భాగంగా ముందుగా రైతుల పొలాలు పరిశీలించి తదుపరి గ్రామసభలు నిర్వహించి రైతుల పంటలలో పరిశీలించి పురుగులు మరియు తెగులు నివారణకు సంబంధించి రైతులకి సమాచారం అందిం చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మధుబాబు మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రక్రియ ముగిసిందని ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని లేని ఎడల ప్రభుత్వం అనహర్హులు లబ్ధిదారులుగా ప్రకటి స్తారని ప్రతి రైతు నేటి వరకు ఉందని ఈ యొక్క రైతు సేవ కేంద్రం నందు బయోమెట్రిక్ లేదా ఆధార్ బేస్ట్ ఓటిపి ద్వారా చేసుకోవచ్చని ప్రతి రైతు సద్వినియోగం చేసుకో వాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ సౌమ్య లత వీఏఏ పెద్దవరం మరియు కే అనురాధ వీఏఏ బోధనపాడు ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

తాళ్లూరులో 95.73శాతం పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు మండల లో 95.73శాతం పెన్షన్లు మంగళవారం పంపిణీ చేసారు. ఇన్చార్జి ఎంపీడీఓ సాని కొమ్ము సత్యం ఆయా పంచాయితీలలో పెన్షన్ల పంపిణీ తీరును పర్యవేక్షించారు. మండలంలో వృద్ధ, వితంతువు, దివ్యాం గుల పెన్షన్లు 6249 మందికి ఉండగా 5977 మందికి పంపిణీ చేసారు. ఆయా గ్రామాలలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసారు.

అర్హులందరికీ పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-పీసీపల్లి : అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని మండల తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాలతో ప్రతి నెల ఒకటవ తేదీన వృద్ధులకు దివ్యాంగులకు వితంతువులకు ఇతరులకు పెన్షన్ల పంపిణీ చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధర్మ దీక్షకు మద్దతుగా జనసేన సంఘీభావం

విశాలాంధ్ర-రాచర్ల: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ధర్మ దీక్షకు మద్దతుగా రాచర్ల జనసేన పార్టీ మంగళవారం సంఘీభావం తెలిపింది పాలకవీడు సమీపంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో 51 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా జనసేన సైనికులు మాట్లాడుతూ తిరుపతి లడ్డు అపవిత్రతపై పవన్ కళ్యాణ్ ధర్మదీక్ష చేపట్టారని ఆయనకు మద్దతుగా తాము ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అది తెలిపారు. స్వామి వారు విఘ్నాలన్ని తొలగించి తిరుమల పవిత్రతను కాపాడాలని భక్తుల మనోభావాలకు భంగం వాటిల్లకుండా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు నాయుడు వెంకటేశ్వర్లు రవితేజ చిన్ని పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

వర్షం నీరు నిల్వ.. విజృంభిస్తున్న దోమల

- పట్టించుకోని అధికారులు పాలకులు
- వాధ్యుల బారిన ప్రజలు

విశాలాంధ్ర - రేపల్లె : డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ విష జ్వరాలతో పట్టణ ప్రజలు అల్లాడుతుంటే ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రభుత్వ ఏబీఆర్ డిగ్రీ కళాశాల, ఆర్డీఓ ఆఫీస్ ప్రక్కన గల రెవిన్యూ కాళీ స్థలంలో మోకాలి లోతు వర్షపు నీరు తటాకముల,పెద్ద చెరువుల కనిపిస్తున్నాయి. వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు విజృంభిస్తున్నాయని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.డెంగ్యూ జ్వరాలతో పట్టణ ప్రజలు కొంతమంది పడకేస్తున్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు పెరుగుతాయని,పగలగొట్టిన కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు,నీళ్ల తొట్టులు తదితర వాటిల్లో నీరు నిలవ ఉండరాదని తద్వారా దోమలు పెరుగుతాయని ప్రభుత్వం ప్రకటనలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తుంటే తటాకములా మన కళ్ళ ముందు నిలువ ఉన్న ఈ వర్షపు నీటిలో దోమలు పెరగవా అని పట్టణ ప్రజలు అధికారులను, పాలకులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నిలువ ఉన్న నీటిని బయటకు తోడించి ఆ ప్రాంతాల్లో బ్లీచింగ్ సున్నం చల్లి ప్రజల ఆరోగ్య పరిమాణాలను కాపాడాలని అధికారులు, పాలకులు పరిశీలించి, స్పందించి దోమ పోటుకు కారణమవుతున్న వర్షపు నీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

కనువిందు చేస్తున్న ఐ లవ్ బాపట్ల

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్లలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన ఐ లవ్ బాపట్ల లైటింగ్ బోర్డు గత కొంతకాలంగా వెలగక బోసిపోయింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ కమీషనర్ నిర్మల్‌కుమార్ ఇటీవల పరిశీలించి త్వరితగతిన లైటింగ్‌తో అందుబాటులోకి తీసుకు రావాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా ఆక్కడ నిలిచిన వర్షం నీరుపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి పరిసరాలను పరిశుభ్రపరచి లైటింగ్ బోర్డును అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో పట్టణ పుర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బగళాముఖీ అమ్మవారిని దర్శించుకున్న పెదపల్లి మాజీ ఎంపీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి ఆలయానికి తెలంగాణ రాష్ట్రం పెదపల్లి పార్లమెంటు మాజీ సభ్యులు వెంకటేష్ నేత గొర్లకుంట మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆలయ విశేషాలు అడిగి తెలుసుకున్నారు.అయితే మధ్యాహ్న సమయంలో రావడం వలన దర్శనం కలుకగా కొంత నిరాశ చెందిన అసలు ఈ ఆలయానికి రావటం నా పూర్వజన్మ సుకృతంగా భావించానని ఈ గుడికి సంబంధించిన విశేషాలు తన దగ్గర ఉండే సిబ్బంది చందోలు వాసి అయిన ముస్లిం వ్యక్తి చెప్పడం ద్వారా ఈ ఆలయానికి విచ్చేశానని మరొక మారు తప్పనిసరిగా కుటుంబ సభ్యులతో విచ్చేసి అమ్మ వారి పూజా కార్యక్రమాలలో పాల్గొంటానని అయన తెలిపారు. అయన వెంట ప్రముఖ పారిశ్రామికవేత్తలు పొనుగోటి శ్రీనివాస రావు, జోగినపల్లి రాజేష్‌రావు విచ్చేశారు. వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ విశేషాలు తెలియపరుస్తూ అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను కార్యనిర్వహణాధి కారి కే నాగేశ్వరరావు బహూకరించారు.

పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలం తిమ్మపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు గట్టిపోయిన మల్లికార్జున్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల ఒకటవ తేదీన వృద్ధులకు దివ్యాంగులకు వితంతువులకు ఇతరులకు పెన్షన్ల పంపిణీ చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పొందుతుందన్నారు. కూటమి ప్రభు త్వంలో ప్రతి సంక్షేమ పథకం చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన

- మంత్రి గొట్టిపాటి రవి కుమార్

విశాలాంధ్ర - అద్దంకి : గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు.కూటమి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లని పేర్కొన్నారు. జే.పంగలూరులో మంగళవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు.స్థానికంగా ఉన్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మంత్రి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంద న్నారు. ప్రతీ నెల సరిగ్గా ఒకటో తారీఖున పింఛన్లు ప్రతీ లబ్ధిదారునికి ఇంటికెళ్లి అందజేస్తున్నామని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో పింఛన్ల పంపిణీని అడ్డం పెట్టుకుని వైసీపీ నాయకులు రాజకీయ లబ్ధి పొందాలని చూసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. పింఛన్ పంపిణీ పేరుతో వృద్ధులను సచివాల యాల చుట్టూ తిప్పి వారి ప్రాణాలు తీశారని ఆరోపించారు.కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కేవలం సచివాలయ సిబ్బంది ద్వారా ఒక్కరోజులోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్య మంత్రిగా ఉండి జగన్ రెడ్డి పింఛన్ వెయ్యి రూపాయిలు పెంచాలంటే ఐదేళ్లు పట్టిందని,అదే చంద్రబాబు నాయుడు సీఎం అయిన వెంటనే వెయ్యి రూపాయిలు పెంచి లబ్ధిదారు లకు అందించారని గుర్తు చేశారు. పింఛను పంపిణీ కార్యక్రమం అనంతరం జే.పంగలూరులోని ఎంపీడీఓ ఆఫీసులో ప్రజావేదిక నిర్వహించారు. స్థానికంగా ఉండే సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వయం మంత్రి గొట్టిపాటి స్వీకరించి వాటి పరిష్కా రానికి సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న ఓ కాలనీలో నిధులు లేక సిమెంట్ రోడ్డు ఆగిపోయిందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు.దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే రూ.30 లక్షలు విడుదల చేయించారు.కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పీఎం కుసుమ్ పథకంపై మంత్రి గొట్టిపాటి మాట్లాడారు.ఈ పథకాన్ని గ్రామా ల్లోని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచిం చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీ అందను న్నట్లు తెలిపారు. వ్యవసాయేతర భూముల్లో సోలార్ ప్లాంట్‌ను పెట్టి మూడు నుంచి 5 మెగా వాట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని పేర్కొన్నారు. ఇలా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వ్యవసాయ కనెక్షన్లకు ఉపయోగించి, అనంతరం స్థానికంగా ఉండే సబ్ స్టేషన్ ద్వారా గ్రిడ్ కు కనెక్ట్ చేసే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు.దీనితో పాటు రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవచ్చని మంత్రి గొట్టిపాటి తెలిపారు. వీటి ద్వారా కూడా 3కేవీ విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా భవిష్యత్తు అవసరాలు తీర్చుకోవచ్చని స్పష్టం చేశారు.

బాపట్లది అద్భుతమైన పాత్ర

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్ర రాష్ట్ర అవతరణలో బాపట్ల అద్భుతమైన పాత్రను పోషించిందిని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ అన్నారు.71 వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.టౌన్ హాల్‌లో తెలుగు తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రోద్యమం బాపట్లనే పురుడు పోసుకుందన్నారు. ఆంధ్రుల స్వరాష్ట్ర వాంఛకు ఇక్కడే బీజం పడిందన్నారు. 1913లో బాపట్లలో జరిగిన ప్రథమాంధ్ర మహాసభ నాలుగు దశాబ్దాల ఆంధ్రోద్యమానికి నాంది పలికిందన్నారు.తెలుగువారి ఐక్యతకు అది పూతమిచ్చిందన్నారు.టౌన్ హాల్‌లో జరిగిన మహాసభలు భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు శ్రీకారం చుట్టాయన్నారు. బాపట్ల సభలు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పునాదిగా నిలిచాయ న్నారు. అంధ్ర విశ్వవిద్యాలయ స్థాపనకు కూడా ఇక్కడే బీజం పడిందన్నారు.బాపట్ల కవులు రాష్ట్ర ప్రజలను జాగృతం చేశారన్నారు.నాలుగు దశాబ్దాల ఉద్యమం అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణంతో ఆంధ్ర రాష్ట్రం సిద్ధించిందన్నారు. బాపట్ల ప్రాంతానికి చెందిన సమరయోధులు స్వామి సీతారాం ఆంధ్ర రాష్ట్రం కోసం 1951 ఆగస్టు 15 నుండి ఆమరణ నిరాహార దీక్ష పూనారన్నారు.చివరకు 10 రోజుల తర్వాత సర్వోదయ నాయకులు వినోబాభావే జోక్యంతో దీక్ష విరమించారన్నారు.ఇలా ఆంధ్ర రాష్ట్ర అవతరణలో బాపట్ల విశేషమైన పాత్రను పోషించిందన్నారు.మా తెలుగు తల్లి గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏవి రమణారావు,అధ్యాపకులు కలాం,పౌర సమాఖ్య నాయకులు కె.విజయ కుమార్, రమణ కుమార్,నాయకులు యువి రామారావు,గుండ్రెడ్డి సత్యనారాయణ, రచయిత్రి చిల్లర భవానీ దేవి, కరణం రవీంద్ర, సత్యనారాయణ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బేతపూడి గ్రామంలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని బేతపూడి సచివాలయాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి విజయబాబు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల వరి పరిశోధన కేంద్రం విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ హరిత పాల్గొని మాట్లాడుతూ బిపిటి 52-04కు ప్రత్యామ్నాయంగా వరి రకాలు గూర్చి వివరించారు.దీనిలో భాగంగా బిపిటి 28 04-28 41-రెడ్ రైస్ బిపిటి 28 58 రకాలు వాడవల సిందిగా రైతులకు సూచించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్.విజయ్ బాబు మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం అనేది ప్రతి రైతుకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానవంతుడిగా తయారు చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.వ్యవసాయ అనుబంధ శాఖల పనితీరుపై అవగాహన కల్పించడం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చు నని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమ ంలో వీఆర్వో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అనూష, డిజిటల్ అసిస్టెంట్లు హారిక, ఏఈఓ తేజస్విని, విఏఏలు ప్రసాద్,రాయల్ బాబు,వెటర్ని అసిస్టెంట్ రెడ్డి,ఫిషరీస్ అసిస్టెంట్ నాగపావని,విఏవో షేక్ ఆదామ్,షఫీ,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : ఒకటవ తేదీన చంద్రన్న ఎన్టీఆర్ భరోసా పథకంతో ఇంటి పెద్దకొడుకుగా భరోసా కల్పిస్తున్నారని పలువురు టీడీపి నాయకులు పేర్కొన్నారు.మంగళవారం చీరాల నియోజకవర్గంలో ఉదయం ఆరు గంటల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడపాలంటే చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, చీరాల అభివృద్ధి చెందాలంటే మాలకొండయ్య తోనే సాధ్యమన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే నాయకుడు కొండయ్య అని ఆయన సారథ్యంలో చీరాల అభివృద్ధి ఖాయమన్నారు.అనంతరం అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి ఇంటింటికీ తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, మైనార్టీ నాయకులు యాసీన్,మొహిద్దిన్,లాల అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.